నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 30 డిసెంబర్ 2025

పేజీలు - 08

నడకన హైవేరోడ్డు పరిహారం..!

పరిహారంపై రైతుల ఆందోళన

ముందుకుసాగనిప్రాజెక్టు నిర్మాణం

రోడ్ల విస్తీర్ణ పనులకు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం నత్తనడక సాగుతోంది ఇక రోడ్డు పనులు ఎలా సాగుతాయోఅని రైతులు ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికే వేంపల్లి-చాగలమర్రి రెండు వరుసల జాతీయ రహదారి పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది కడప- కర్నూల్ ఇప్పుడున్న జాతీయ రహదారి 40 కి ఈ రోడ్డును అనుసంధానం చేస్తారు.
రాయచోటి-వేంపల్లి రెండు వరుసల జాతీయ రహదారి పనులు నిర్వహిస్తున్నారు అక్కడ రాయచోటి-అంగళ్లు హైవే రోడ్డు 340కి ఈ రోడ్డు అనుసంధానంగా ఉంటుంది ఇతర పట్టణాలు నగరాలకు వెళ్లేందుకు సౌకర్యంగా రోడ్ల విస్తీర్ణ పనులకు ఆమోదం తెలుపుతున్నప్పటికీ భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారంలో ఆలస్యం అవ్వడం వల్ల ఆ రహదారిప్రాజెక్టు నిర్మాణం ముందుకు వెళ్లలేని పరిస్థితి వస్తుంది.

రాజుపాళెం, మేజర్న్యూస్: రెండు వరుసల రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల నష్టపరిహారంలో జాప్యం జరుగుతోంది కొంతమంది రైతుల ఖాతాల్లో పరిహారం జమ అయినప్పటికీ పరిహారం అందుకొని రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజులు గడుస్తున్న నష్టపరిహారం పంపిణీ వేగవంతం కావడం లేదని రైతులు వాపోతున్నారు. రాజుపాళెం మండలంలో 8 గ్రామాలకు చెందిన రైతులు వేంపల్లి-చాగలమర్రి రెండు వరుసల జాతీయ రహదారి 440 నిర్మాణంలో భూములు కోల్పోతున్నారు 88.03 ఎకరాలకు గాను 382 మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంది అందులో సగం మందికి పైగా రైతులకు ఇప్పటికే వారి ఖాతాల్లో నష్టపరిహారం జమాయింది మిగతా రైతులకు నష్టపరిహారం

ఐక్యంగా సనాతన..

ధర్మాన్ని కాపాడుకుందాం

సనాతన ధర్మాన్ని హిందువులే రక్షించుకోవాలి

దువ్వూరులో హిందూ సమ్మేళనం విజయవంతం

ముఖ్య అతిథులుగా శ్రీ వీర శివకుమార్ స్వామీ



దువ్వూరు, మేజర్న్యూస్: ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని బ్రహ్మంగారిమఠం ఈశ్వరి దేవి మఠం పీఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామీ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులో హిందూ సమ్మేళనం నిర్వాహక సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ వీర శివకుమార్ స్వామీకి పూలమాలలతో హిందూ సమ్మేళనం నిర్వాహక సమితి సభ్యులు, హిందువులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హిందువులు హిందూ సాంప్రదాయాన్ని గౌరవిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్వామి వివేకానంద హిందూ ధర్మం కోసం అప్పట్లోనే విదేశీయులతో పోరాడారని, పురాణాలు ఇతిహాసాలు సాంప్రదాయాల ప్రారంభంతో సనాతన ధర్మం ప్రారంభమైందని ఈ ధర్మం ప్రతిరూపమే హిందూ సమ్మేళనం అనే అన్నారు. సనాతన ధర్మం పాటించినప్పుడే ధర్మం నడుస్తుందన్నారు.భారతదేశంలో ఉన్న సనాతన హిందూ ధర్మం గొప్పదనం ప్రపంచానికే తెలిసిందన్నారు. అయితే ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔనత్యం గురించి తెలియదన్నారు. ప్రపంచం బాగుండాలని, అన్ని దేశాలు బాగుండాలని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఆధ్యాత్మికతే హిందూ సమాజానికి బలం, ఐక్యతకు మూలమని పిలుపునిచ్చారు.ప్రతి తల్లి తమ పిల్లలను ఛత్రపతి శివాజీ, ఝాన్సీ లక్ష్మీబాయి లాగా పెంచాలని అన్నారు. ప్రాంత ప్రముఖ్ వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతు ఆర్ఎస్ఎస్ ..మిగతా 2పేజీలో

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా

జరుపుకోవాలి : ఎస్పీ

కడప క్రైమ్, మేజర్న్యూస్ :

బోగస్ మాటలు మాట్లాడేది

మానుకో బీటెక్ రవి

ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

పులివెందుల, మేజర్న్యూస్: బీటెక్ రవి బోగస్ మాటలు మాట్లాడేది మానుకోవాలని, నీ పేరు ముందు బీటెక్ అనేది ఎంత బోగస్ షో మాట్లాడే మాటలు కూడా అంతే బోగస్ అని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ..మిగతా 2పేజీలో

ముక్కోటి ఏకాదశికి..

ఏర్పాట్లు పూర్తి

సింహాద్రిపురం మేజర్ న్యూస్: సింహాద్రిపురంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వ హకులు తెలిపారు. వేకువజామున 3 30 గం.లకు స్వామి

..మిగతా 2పేజీలో

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక

చొరవ చూపించండి

ఎస్.పి నచికేత్ విశ్వనాథ్

కడప క్రైమ్, మేజర్న్యూస్ : కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ..మిగతా 2పేజీలో

నత్తనడక హైవేరోడ్డు పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదు ఈ మండలానికి సంబంధించి సుమారుగా 11 కోట్లు నష్టపరిహారం చెల్లించాల్సి ఉండగా ఇంకా3.12 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని అధికారుల నుంచి సమాచారం సాంకేతిక లోపంతోనే పరిహారంఅందించడంలో జాప్యంజరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు నెలలు గడుస్తున్న నష్టపరిహారం అందించడంలో ఎందుకు ఆలస్యం అవుతుందని భూములు కోల్పోయిన రైతుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి ఈ సమస్యపై ప్రొద్దుటూరు ఎమ్మెల్యేనంద్యాలవరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి రెండు వరుసల రహదారిలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం పంపిణీ ఆలస్యం కాకుండా చూస్తామని మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి తెలిపారు కొంతమంది రైతులకు పరిహారం అందించి ఇంకా పరిహారం అందుకొని రైతుల సమస్యపై చర్చిస్తామన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపించండి

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 106 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్. సుధాకర్ , మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

బాలికలపై లైంగిక దాడుల నివారణపై అవగాహన సదస్సు

పోక్సో చట్టంపై విస్తృత అవగాహన

చెన్నూరు మేజర్‌న్యూస్: చెన్నూరులో బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను నివారించడమే లక్ష్యంగా సోమవారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి,మండల విద్యాధికారి గంగిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల లక్షణాలను ఎలా గుర్తించాలి అలాంటి ఘటనలు చోటుచేసుకుంటే తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలపై వివరించారు. ముఖ్యంగా పిల్లల లైంగిక నేరాల నివారణ చట్టం (పోక్సో చట్టం) గురించి విస్త్ర్త అవగాహన కల్పించారు.అలాగే పిల్లల రక్షణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగం గురించి తెలియజేస్తూ అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ అవగాహన సదస్సులో ఆరోగ్య శాఖ సిబ్బంది,ఐసిడిఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

వారికి పంచామృత అభిషేక పూజలు అర్చనలు అనంతరం 5 గం.లకు ఆలయంలో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రసాదం పంపిణీ జరగనునదన్నారు. సాయింత్రం 4 గం లకు స్వామివారు రథం పై అంగళ్లు బజార్ బైపాస్ రోడ్డు మీదుగా గ్రామోత్సవం జరగనున్నది. మహిళలచే కోలాటం స్వామి వెంబడి సాగనున్నదన్నారు. అలాగే మేధా పాఠశాల విద్యార్థులచే కోలాటం, భరత నాట్య ప్రదర్శనలు ఉంటాయన్నారు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కూడా ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం 5 గం.లకు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. స్వామి వారికి పంచామ ృత అభిషేక పూజలు అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరగనునదన్నారు రాత్రి నంద్యాల పల్లి భజన బృందంచే అఖండ నామ భజన జరగనున్నదన్నారు.ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

బోగస్ మాటలు మాట్లాడేది మానుకో బీటెక్ రవి

ఒకరి సలహాలతో పనిచేసే వాడివి నువ్వు... సొంత నిర్ణయంతోపని చేసేది వైకాపా

18 నెలల్లో మీరు చేసిన అభివృద్ధి శూన్యం

పెండింగ్ పనులు పూర్తి చేయమని అధికారులను కోరాం తప్పేమిటి?

మాట్లాడేటప్పుడు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి - ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్డీవోను కోరడం తప్పేంటని ఆయన బీటెక్ రవిని ప్రశ్నించారు. అంతేకాక పులివెందుల నియోజకవర్గ ప్రజలకు రేషన్ సక్రమంగా అందడం లేదని సక్రమంగా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డిఓను కలవడంలో తప్పేముందన్నారు. రెండవసారి జగనన్న లేఔట్ లో పేద ప్రజలకు ఇచ్చిన దాదాపు 8000 పైచిలుకు ఇంటి నిర్మాణాలు నిలిచిపోయాయని వాటిని త్వరతగతిన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డిఓను కోరడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి 480 కోట్లతో పులివెందుల వాసులకు నీళ్లు ఇవ్వాలని వాటర్ గ్రిడ్ పథకం మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలోనే 60 నుంచి 70 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. 40 ఏళ్ల నుంచి వైఎస్ కుటుంబం సభ్యులు సర్పంచులు, చైర్మన్లు ఉంటున్నారని పులివెందుల ప్రాంతంలోనీటి సమస్య ఉందని మాట్లాడడం సరి కాదన్నారు. మరి మాట్లాడే వారికి బుర్ర ఉందో లేదనుకోవాలో నాకు అర్థం కావడం లేదన్నారు వాటర్ గ్రిడ్డు పథకం రాకముందు సిబిఆర్ నుంచి 104పల్లెలకు నీటి సరఫరా పథకం నడుస్తుందన్నారు. వేంపల్లి పాపాగ్ని నది నుండి 18 పల్లెలకు చక్రాయపేట మండలంలో కే రాజు పల్లి నుంచి వాటర్ స్కీం నడుస్తుందన్నారు. వైయస్సార్ హాయంలోనే నక్కలపల్లి నుంచి సమ్మర్ స్టోరేజ్ స్కీం ద్వారా పులివెందులకు నీళ్లు అందించడం జరిగిందన్నారు. నీళ్ల విషయంలో ఎలాంటి రాజి లేకుండా ప్రజలకు ఎవరు ఇబ్బందులు పడకుండా ఇంతకాలం పనులు చేపట్టడం జరిగిందన్నారు. 18 నెలలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పులివెందుల మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా నిధులు ఈ కూటమి ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. పథకాల నిర్వహణ ఎక్కువైతుందని ఈ వాటర్ గ్రిడ్ తీసుకురావడం జరిగిందన్నారు. పులివెందుల ప్రాంతంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరడం తప్పేముందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న ఏమి అభివృద్ధి చేశారని ఆయన బీటెక్ రవిని ప్రశ్నించారు. బీటెక్ రవి నువ్వు వెటకారంగా మాట్లాడేది మానుకుంటే మంచిదన్నారు. నీకు సలహాలు ఇచ్చే మనిషి మెడికల్ కాలేజీలు పక్కనే ఉన్నారని నీకు ఆయన సహా ఇవ్వలేదా అని ఆయన ప్రశ్నించారు? పులివెందుల మున్సిపాలిటీలో 70 శాతం బియ్యం అక్రమ రవాణా అవుతూ కనీసం 30 శాతం కూడా రేషన్ పంపిణీ కావడంలేదని ఆర్డీవోకు వినతి పత్రం ఇవ్వడంలో తప్పేముందన్నారు. ఈ ప్రాంతానికి క ృష? జలాలు వస్తున్నాయంటే దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి ల పుణ్యమే అన్నారు. ఎంతోమంది వ్యతిరేకించిన పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచడం వల్ల ఇది సాధ్యమైంది అన్నారు. గండికోట నుంచి సిబిఆర్ కు ఎత్తిపోతల పథకం ద్వారా వైఎస్ఆర్ తీసుకొచ్చారన్నారు. గండికోట ముంపు వాసులకు 1000కోట్ల పరిహారం ఇచ్చిన ఘనత వైఎస్ఆర్ దే అన్నారు. కనీసం నాలుగు టీఎంసీలు కూడా నిలువ చేయని గండికోట ను 26 టిఎంసిల సామర్థ్యానికి తీసుకురావడం జరిగిందన్నారు. పరిహారం చెల్లించడం వలనే చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో 10 టిఎంసిల నీటిని నిలువ చేసుకోగలుగుతున్నామన్నారు. వేములలో 15 కోట్ల ముగ్గురాయిని ఒక రాత్రుల్లోనే దోచేసిన మహనీయుడు ఈ బీటెక్ రవి అన్నారు. ఏడాది పొడవునా ఒక గంట కూడా ఖాళీగా లేకుండా పాపాగ్ని నది నుంచి ఇసుక అక్రమంగా తరలించడం జరిగిందన్నారు. ఇష్టం వచ్చినట్టు ఊరు ఊరునా జూదం, అసాంఘిక కార్యకలాపాల కు పాల్పడుతున్నది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు? ఎవరైనా అడ్డుకుంటే ప్రశ్నిస్తే వైసీపీ కార్యకర్తల పైన నాయకుల మీద తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపు తున్నారన్నారు. మీరు చేసిన ఘనకార్యాలు ఏమి చూసి సంత ృప్తి చెందారో మాకు అర్థం కావట్లేదు ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సాంబశివారెడ్డి, లింగాల మండలం కన్వీనర్ అంబకపల్లి బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ కాలెండర్ ఆవిష్కరణ

కడప టౌన్, మేజర్‌న్యూస్: కడప పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం 2026 నూతన సంవత్సర డైరీ మరియు కాలెండర్ లను అధ్యక్షుడు గునిశెట్టి శ్రీ నివాసులు ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి కళ్యాణమంటపంలో ఆవిష్కరించారు. సమావేశంలో మాట్లాడుతూ వివిధ శాఖల్లో ఉన్న సభ్యులు పరస్పర సహకారంతో,సమన్వయంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేయాలన్నారు. సభ్యులు సామాజిక బాధ్యత కలిగి సేవా కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొన్నాలన్నారు. సంఘం గౌరవాధ్యక్షులు డా. రవీంద్రనాథ్ డైరీలు, రాష్ట్ర కమిటీ సభ్యులు జ్ఞానశంకర్, వెంకటలక్ష్మిలు కాలెండర్లను సభ్యులకు అందజేశారు. కొత్త సభ్యులను చేర్చి, సంఘం అభివృద్ధికి అందరూ కృషి చేయాలని సభ్యులు సూచించారు. కార్యక్రమంలో సలహాదారు యంసీ వెంకట సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి డా.చుప్పల విజయకుమార్, కోశాధికారి రమేష్, కమిటీ సభ్యులు సాధు శివ, శోభన్ బాబు, జొన్నాదుల శ్రీనివాసులు,

వద్ది లక్ష్మీ నారాయణ, యోగా రెడ్డెయ్య, మంచా వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

ఐక్యంగా సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా, నిత్య శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. వేద పురాణ ఇతిహాసాలలో సనాతన ధర్మ సంస్కృతిలో ఎక్కడ కూడా కుల ప్రస్తావన, వివక్ష లేదని వీటన్నింటిలో ఆచరణాత్మకమైన సామాజిక సమరసత ఇమిడి ఉందని అన్నారు. హిందువుల అనైక్యత వలనే వేల సంవత్సరాలు విదేశీయులు పరిపాలించారని, ప్రస్తుత వర్తమానంలో హిందువులందరూ కులాలకు, రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండి సనాతన ధర్మ పరిరక్షణకై పని చేయాలని సూచించారు. ప్రపంచంలోనే లోకా సమస్త సుఖినోభవంతు సర్వే జనా సుఖినోభవంతు అనే ఆచరించే ఏకైక ధర్మం సనాతన ధర్మమని అన్నారు విదేశీయులు విధర్మియులు మన సంస్కృతిని కొంతవరకు విచ్ఛిన్నం చేశారని గుర్తు చేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మహిళల కోలాటం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో లక్ష్మివెంకట నరసింహమూర్తి,విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు, ప్రముఖులు, వేలాదిమంది హిందువులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు

ఆర్డీవో చంద్రమోహన్

కలసపాడు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విన్నవించిన ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామని బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి చంద్ర మోహన్ పేర్కొన్నారు. కలసపాడు మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలసపాడు మండలంలో ఎక్కువభాగం ప్రజలకు భూసమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. భూ సమస్యల పై అధికంగా పిర్యాదులు వచ్చాయ న్నారు. రెవెన్యూ అర్జీలు వచ్చాయన్నారు. అదేవిధంగా పాత అర్జిలు పరిష్కారం చేశామన్నారు. త్వరలో వీటికి పరిష్కారం చేస్తామ న్నారు.ఈకార్యక్రమంలో ఏపీ స్టేట్ రోడ్డు రవాణా డైరెక్టర్ సాధన కారి రంతుతహశీల్దార్ మధురవాణి డిప్యూటీ తాసిల్దార్ మోహనరాజు ఆర్ ఐ సింధుజ, ఎంపీడీఓ, విఆర్వోలు, సర్వేయర్లు వివిధ ప్రభుత్వ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు మౌలిక వసతులు, ఫర్నిచర్ ఐ.డి.బి.ఐ. బ్యాంక్ వితరణ

బ్యాంకు సిబ్బందిని సన్మానించిన పాఠశాల సిబ్బంది

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : మండలంలోని గోపరాజు పల్లి ప్రాథమిక పాఠశాలకు ఐ.డి.బి.ఐ బ్యాంక్ యాజమాన్యం ఫర్నిచర్, మౌలిక వసతులు కల్పించడం విశేషం. ఈ సందర్భంగా సోమవారం ఐ.డి.బి.ఐ యాజమాన్యాన్ని పెండ్లిమర్రి మండల విద్యాశాఖ అధికారి గంగాధర నాయక్, నందిమండలం క్లస్టర్ హెడ్మాస్టర్ ఈశ్వర్ రెడ్డి, సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ గంగాధర్ నాయక్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఐ.డి.బి.ఐ వారు కల్పించిన ఫర్నిచర్ మౌలిక వసతులకు ఎంతగానో ఉపయోగపడతాయని తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే ఐ.డి.బి.ఐ కడప బ్రాంచ్ ఏ.జీ.ఎం. పిల్లలకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఐడిబిఐ బ్యాంకు వారిని శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఐ.డి.బి.ఐ ఎ.జిఎం. ప్రకాష్ అలాగే గోపరాజు పల్లి పాఠశాల ఉపాధ్యాయులు వి నాగరాజ, వెంకట నాగేంద్ర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వద్దు -ఉగాది ముద్దు

విద్యార్థులకు ఉగాది ప్రాముఖ్యతపై అవగాహన

చెన్నూరు మేజర్‌న్యూస్: "న్యూ ఇయర్ వద్దు - ఉగాది ముద్దు" అంటూ పాశ్చాత్య సంస్కృతిని విస్మరించి, తెలుగువారి సాంప్రదాయ నూతన సంవత్సరమైన ఉగాదిని ఘనంగా జరుపుకోవాలని బీజేపీ చెన్నూరు మండల అధ్యక్షులు పెడ బల్లె వెంకట రామిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు భారతీయ సంప్రదాయాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఉగాది పండుగ ప్రాముఖ్యతపై ప్రత్యేక కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ సీనియర్ నాయకు రాలు పెడపల్లి సరోజమ్మ,రాష్ట్ర నాయకులు రెడ్డి ప్రసాద్, ముండ్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది పండుగకు ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను వివరించారు. పాశ్చాత్య న్యూ ఇయర్ కంటే మన సంప్రదాయ తెలుగు పండుగలకే ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తెలుగు పండుగ అయిన ఉగాదిని మాత్రమే జరుపుకోవాలని పాశ్చాత్య న్యూ ఇయర్‌ను అనుసరించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యకర్తలు గోధుమ కాశి, ప్రశాంత్ రెడ్డి, డి.శ్రీనివాసులు సహా పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పదోన్నతిపై పిహెచ్సి డిప్యూటీ హెల్త్ ఎడ్యూకేటర్ డా.శాంతి ఆధ్వర్యంలో సన్మానం

వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని తాళ్లపల్లి పిహెచ్సిలో డిప్యూటీ హెల్త్ ఎడ్యూకేటర్‌గా విధులు నిర్వహిస్తున్న షఫిఉన్నిషా, పదోన్నతిపై కర్నూలు డిఎంహెచ్ఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు. సోమవారం ఆ పిహెచ్సి వైద్యురాలు డా.శాంతి ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి విడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే విధి నిర్వహణలో చేసిన సేవల పట్ల కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి, బసవయ్య, సిహెచ్ఓలు ప్రియా, కళావతి, శంకరమ్మ, ధరణి, మాలతి, ఏఎన్ఎంలు స్వర?లత, లక్ష్మిదేవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

దువ్వూరులో ఏపీటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఏపీటీఎఫ్ దువ్వూరు మండల శాఖ ఆధ్వర్యంలో



దువ్వూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు మండల ఏపీటీఎఫ్ నూతన క్యాలెండర్ డైరీ 2026 ఆవిష్కరణ చేసిన మండల విద్యాశాఖ అధికారి రమణయ్య. సోమవారం ఎంఈఓ కార్యాలయం నందు మండల విద్యాశాఖ అధికారి రమణయ్య దువ్వూరు మండల ఏపీటీఎఫ్ వారు ఏర్పాటు చేసిన క్యాలెండర్ 2026 డైరీలను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు ఐ. రమేష్ కుమార్ రెడ్డి, ఎల్. కె. సుభాహని, యం. నారాయణరెడ్డి, హరినాథ్ రెడ్డి, బి. తిరుపాలయ్య, సత్యనారాయణ, శ్రీనివాసులు, అంకారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు ను జిల్లా కేంద్రంగా చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరును జిల్లా కేంద్రంగా చేయాలని కోరుతూ సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని కలిసి ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి సభ్యులు డాక్టర్ దస్తగిరి రెడ్డి, న్యాయవాది సి.వి సురేష్, స్పందన రాం ప్రసాద్ రెడ్డి, అపర్ణ తదితరులు వినతి పత్రం అందజేశారు.

ఎంపీని కలిసిన తుంగా

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిని సోమవారం పులివెందులలో ఎర్రగుంట్ల పురపాలిక ఐదో వార్డ్ కౌన్సిలర్ ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకటరామిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా తుంగా పలు సమస్యలను ఎంపీకి వివరించారు. అలాగే తుంగ కాంట్రాక్టు సంస్థకు చెందిన డైరీని ఎంపీ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లు వినోద్ కుమార్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలతోపాటు తదితరులు ఉన్నారు.

సఖి సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలోని మహిళా స్వశక్తి భవన్ నందు ప్రొద్దుటూరు పురపాలక సంఘం మెప్మా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సఖి సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సఖి సురక్ష అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళల ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, వారికి సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ అందించడమని వివరించారు. ఈ కార్యక్రమం 35 సంవత్సరాలు పైబడిన మహిళల కోసం ఉద్దేశించబడిందని, ఇందులో వ్యాధుల నివారణకు 16 రకాల ఆరోగ్య పరీక్షలు, మానసిక ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్య కార్డుల జారీ, అవసరమైతే ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు సిఫార్సు చేయడం వంటివి ఉంటాయని తెలిపారు. దీని ద్వారా మహిళలకు ఆరోగ్య బీమా సౌకర్యం కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, చల్లా రామలింగారెడ్డి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత

ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా



వేంపల్లె, మేజర్‌న్యూస్: మతిస్థిమితం లేని ఓ వృద్ధ మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా వెల్లడించారు. వివరాల్లోకి వెళితే గత నాల్గు రోజుల నుంచి మతిస్థిమితం సరిగా లేని ఓ వృద్ధ మహిళా స్థానిక నాల్గు రోడ్ల కూడలి వద్ద ఉందన్న విషయాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ దృష్టికి కొందరు తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆ పార్టీ నేత రహంతుల్లా రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ వృద్ధాశ్రమ చెంతకు చేర్చారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో తెలియపర్చడంతో సంబంధికులు వచ్చి ఆ వృద్ధ మహిళను వెంట తీసుకెళ్లారు. కుటుంబ సభ్యుల చెంతకు చేర్చినందుకు ఆప్ నేత రహంతుల్లా, ఎస్సై తిరుపాల్ నాయక్, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య లను కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు గౌస్, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్ల తెలీకుల హక్కుల సాధనే మా అజెండా : రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరిక్రిష్ణ

కడప టౌన్, మేజర్‌న్యూస్: గాండ్ల, తెలీకుల హక్కుల సాధన కోసం ఎంతవరకైనా పోరాడుతామని ఏపి ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరిక్రిష? అన్నారు. ముఖ్యంగా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న గాండ్ల తెలుపుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్లో ఉన్న అన్ని ప్రధాన ఆలయాల్లో గాండ్ల తెలుకులకు పాలకమండలి చైర్మన్ పదవులు డైరెక్టర్ పదవులు ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో ఇవ్వాలి అలాగే ఎమ్మెల్యే ఎమ్మెల్సీ పదవుల్లో కూడా గాండ్ల తల్లికులకు కొన్ని సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గాండ్ల తెలుగుల దేవతెలుకుల సంఘాలతో పాటు ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం కూడా కలిసి సమైక్యంగా పోరాటం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం కడప పట్టణంలోని రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఉన్న సమావేశం మందిరంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కలకట విజయభాస్కర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఏపీ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ గమాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఏజిటియుపిఎస్ఎస్ ఫౌండర్ గిరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ముక్కెర హరినాథ్ ట్రెజరర్ యాదాటి శివప్రసాద్ ఏ జి టి యు పి ఎస్ ఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సిగిచర్ల నాగరాజు జిల్లా గౌరవఅధ్యక్షులు కొస్నేపల్లి శ్రీనివాసులు రాష్ట్ర కోశాధికారి వీరపు లక్ష్మీపతి గారు తో పాటు పెద్ద ఎత్తున గాండ్ల తెలుగుల సంక్షేమ సంఘం నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బగ్గిడి గోపాల్, అఖిల గాండ్ల తేలిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పొన్నాల చెంచురామయ్య. ఎస్. గిరి. శ్రీనివాసులు రాష్ట్ర నాయకులు. యాదాటి శివప్రసాద్ ట్రెజరర్. వైస్ ప్రెసిడెంట్స్ బ శెట్టి చంద్రమౌళి. పెనగలూరు వెంకటరత్నం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు పెనగలూరు హైమావతి శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు. పెనగలూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

శ్రీ గంగమ్మ దేవత దేవస్థానంలో శాశ్వత హుండీల లెక్కింపు



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : చింతకొమ్మదిన్నె మండలం కొత్తపేట గ్రామంలో ఉన్న శ్రీ గంగమ్మ దేవత దేవస్థానంలో దేవాదాయశాఖ అధికారుల మరియు ఆలయ పాలక మండలి సమక్షంలో శాశ్వత హుండీల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. క ృష?నాయక్ తెలిపారు. వివరాల ప్రకారం, తేది: 30-12-2025 (మంగళవారం) ఉదయం 10 గంటలకు దేవస్థాన ప్రాంగణంలో హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు, ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొననున్నారు. హుండీల లెక్కింపు ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తామని, భక్తులు సహకరించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. క ృష?నాయక్ విజ్ఞప్తి చేశారు.

స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

కలసపాడు మేజర్ న్యూస్ : చిన్ననాటి నుండే నైతిక విలువలు అలవర్చుకోవాలని వివేకానంద ఫౌండేషన్ సంస్థ గౌరవ సలహాదారులు చెముడూరి వీరాస్వామి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల ప్రదాన కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో "విద్యార్థులకు - వివేకానందుడి బోధనలు" పై చైతన్య సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానందుడి వంటి మహానీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. ఉన్నతమైన లక్ష్యాలను సాధించడానికి ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలన్నారు. అనంతరం 144 మంది బాలికలకు విజయానికి మార్గం, స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు మహాబూబ్ చాంద్, గురులక్ష్మి, అమరావతి, సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్. వి. యూనివర్సిటి పాఠ్య ప్రణాళిక సంఘం సభ్యులుగా ఆచార్య టి. రాంప్రసాద్ రెడ్డి

యోగి వేమన విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆచార్యులు తప్పెట రామ్ ప్రసాద్ రెడ్డి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని విదేశీ భాషలు, భాషాశాస్త్రం విభాగానికి చెందిన పాఠ్య ప్రణాళిక సంఘం సభ్యులుగా నియమితులయ్యారు. ఆచార్య రామప్రసాద్ రెడ్డి గతంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,మద్రాస్ విశ్వవిద్యాలయం,కరా?టక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం,శ్రీక ృష?దేవరాయ విశ్వవిద్యాలయం,రాయలసీమ విశ్వవిద్యాలయం,క ృషా? విశ్వవిద్యాలయం,శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయం అలాగే వివిధ స్వయం ప్రతిపత్తి డిగ్రీ కళాశాల తెలుగు శాఖలకు పాఠ్య ప్రణాళిక సంఘం సభ్యులుగా నియమితులయ్యారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,బెంగుళూరు విశ్వవిద్యాలయం,ద్రావిడ విశ్వవిద్యాలయం,శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ,మద్రాస్ విశ్వవిద్యాలయం కరా?టక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం బోధన సిబ్బంది నియామక సభ్యులుగా (బి.వొ.ఎ)కూడా గతంలో నియమితులయ్యారు .బి.వో.యస్ సభ్యులుగా నియమితులైన ఆచార్య రామప్రసాదరెడ్డిని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్,రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ ,వివిధ శాఖల ఆచార్యులు,బోధనేతర సిబ్బంది అభినందించారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ కోరారు. వేడుకలను నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు, పెద్దలు అందరూ వారి ఇళ్లలో ఉత్సవాలు జరుపుకోవాలని, పోలీసు వారి సూచనలు పాటించాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ముందస్తుగా ఎస్.పి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి జిల్లాలో నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం పటిష'మైన బందోబస్త్ తో పాటు నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడతాయన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

పోలీసుల సూచనలు, నిబంధనలు....

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటలలోపు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.- పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు టపాసులు, డీజే లు నిషేధం. మద్యం మత్తులో వాహనాలు నడపడం చేయకూడదు. రహదారులు మూసివేసి వేడుకలు చేయవద్దు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యల తీసుకుంటామన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు అన్నారు. మద్యం దుకాణాలను నిరీ?త సమయంలో మూసివేయాలి. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కరపత్రాల ఆవిష్కరణలో సీఐ కృష్ణారెడ్డి,యుటిఎఫ్ లక్ష్మి రాజా పిలుపు

చెన్నూరు మేజర్‌న్యూస్: విద్యార్థులు యువకులు మేలుకోవాలని గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ సభా భవనంలో కరపత్రాలను సీఐ కృష్ణారెడ్డి,యూటీఎఫ్ లక్ష్మీరాజా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు యువకులపై తల్లిదండ్రులు అనేక ఆశలు పెట్టుకుని బడులకు కళాశాలలకు పంపుతున్నారని అయితే సమాజంలో కొంతమంది స్వార్థపరులు విద్యార్థుల యువకుల జీవితాలతో చెలగాటమాడుతూ మత్తు పదార్థాలను గంజాయిలని కొన్ని ప్రాంతాలలో అమ్ముతున్నట్లు సమాచారం వస్తున్నది.జిల్లాలో సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీ గంజాయి మత్తు పదార్థాలు అమ్మే వారిపై ఉక్కు పాదం మోపుతున్నారని తెలిపారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి, డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులు యువకులు,విద్యతో పాటు ఆటలు పాటలలో భాగస్వాములు కావాలని ఇష్టంతో పని చేస్తే ఏదైనా యువత విద్యార్థులు సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు యువకులు ఇలాంటి మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని కోటి ఆశలు పెట్టుకునే ఉన్న తల్లిదండ్రుల గురువుల ఆశయాల అమలుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. మన రాష్ట్ర అభివ ృద్ధిలో విద్యార్థులు యువత భాగస్వాములు అయినప్పుడే రాష్ట్రం అభివ ృద్ధి చెందుతుందని వారు తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి మత్తు పదార్థాలు అమ్ముతున్న సమాచారము చూసినా తెలిసినా సకాలంలో పోలీసులకు తెలియజేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి, మండల వైద్యులు మండల అధ్యక్షుడు శివప్రసాద్,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా కౌన్సిలర్ నాగిరెడ్డి,మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ట్రెజరర్ వసంత కుమార్,హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మి దేవి,కన్సల్టెంట్ శ్రీవాణి,సూపర్వైజర్ సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

మైదుకూరు మేజర్‌న్యూస్: 29-12-2025వ తేదీన,మైదుకూరు మండలం మాచుగారిపల్లి, గ్రామం నందు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ను పశుగణాభివ ృద్ధి సంస్థ,కడప వారి సహకారంతో పశుసంవర్ధక శాఖ వారు నిర్వహించడం జరిగింది. పశుసంవర్ధక శాఖ అంటే పశువుల పెంపకం, సంరక్షణ, ఉత్పత్తి మరియు పాడి పరిశ్రమకు సంబంధించిన ప్రభుత్వ విభాగం, ఇది పశు సంపద ద్వారా రైతులకు ఆదాయం, ఉపాధి కల్పించడం, శాస్త్రీయ పద్ధతుల్లో పశువులు, కోళ్లు, గొర్రెలు, మేకల పెంపకంపై సలహాలు ఇవ్వడం, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది, ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తుంది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పశుగణాభివ ృద్ధి సంస్థ కడప, డాక్టర్.రాజ తిమ్మారెడ్డి మాట్లాడుతూ రైతు వాటా క్రింద 150/- చెల్లించి పెయ్యదూడల సూదుల పథకం ప్రవేశపెట్టడం జరిగింది అని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ యొక్క శిబిరం నందు చూడి పశువుల పరీక్షలు-9 గర్భకోశ వ్యాధి చికిత్సలు -19 దూడల నట్టల నివారణ మందులు-48 సాధారణ చికిత్సలు -79,చేసి రైతులకు ఉచిత మందులు పంపిణీ చేయడమైనది. ఈ శిబిరం నందు డాక్టర్. సి.గురివిరెడ్డి పశువైద్యాధికారి పశువైద్యశాల, వనిపెంట,కెవికె-వనిపెంట డాక్టర్ శ్రీమతి విజయనిర్మల, శ్రీమతి ఎమ్ యశోద (జెవిఓ) లెక్కలవారి పల్లి, పశుసంవర్ధక సహాయకులు, గోపాలమిత్రలు మరియు గ్రామ రైతులు పాల్గొని శిబిరంను జయప్రదం చేసినారు.

జిల్లా పోలీస్ కార్యాలయ ఎ.ఓ గుండెపోటుతో ఆకస్మిక మృతి

కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న కె.వి.రమణ(56) సోమవారం తెల్లవారుఝామున గుండెపోటుతో ఆకస్మికంగా మ ృతిచెందారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మరణించినట్లు ప్రకటించారు. కె.వి రమణ కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కె.వి రమణ భౌతిక కాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయానికి తరలించారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ రమణ భౌతిక కాయంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. జిల్లా ఎస్.పి తో పాటు పలువురు పోలీస్ అధికారులు, డి.పి.ఓ సిబ్బంది దివంగత రమణ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య, ఆర్.ఐలు శివరాముడు, సోమశేఖర్ నాయక్, డి.పి.ఓ సూపరింటెండెంట్ లు శ్రీనివాస నాయక్, సురేష్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 30 డిసెంబర్ 2025

రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- ఆర్డీవో చిన్నయ్య

తొండూరు మేజర్‌న్యూస్:- రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆర్డీవో చిన్నయ్య అధికారులకు సూచించారు. సోమవారం తొండూరులోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి.రామచంద్ర అధ్యక్షతన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు,ప్రజలు పలు సమస్యలపై ఆర్డిఓకు వినతులను సమర్పించారు. రైతుల సమస్యల పట్ల అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రామక్ కృష?రెడ్డి,మండల సర్వేయర్ రాఘవేంద్ర,ఆర్ఐ నాగరాజు,వీఆర్వో మధుసూదన్,రైతులు పాల్గొన్నారు.

అవినాష్ రెడ్డి ఇప్పటికైనా బోగస్ మాటలు కట్టిపెట్టి.. వాస్తవాలు తెలుసుకో

..పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి

పులివెందుల మేజర్‌న్యూస్: అవినాష్ రెడ్డి.. బుర్ర గురించి నువ్వు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టిడిపి సోషల్ మీడియా ప్రతినిధి వర్ధన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో ఈరోజు సస్యశ్యామలం అయిందంటే అది కేవలం నాడు చంద్రబాబు నాయుడు చూపిన దార్శనికత, ఆయన కట్టిన 'పట్టిసీమ' పుణ్యమే. రాయలసీమ గొంతు ఎండకుండా, పులివెందుల పొలాలకు క్కృషా? జలాలు పారించిన అపర భగీరథుడు చంద్రబాబు నాయుడు అన్నారు. పట్టిసీమ లేకపోతే పులివెందులలో క్కృషా? జలాల ఊసే ఉండేది కాదన్నారు.. ఇది చరిత్ర, దమ్ముంటే కాదని చెప్పు! ?పోతిరెడ్డిపాడు గురించి గొప్పలు చెబుతున్నావు కదా.. విను! ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఎత్తైన ప్రాంతాలకు కూడా నీటిని పంపింగ్ చేయించి గండికోట, చిత్రవతి, పైడిపాలెం రిజర్వాయర్లకు నీళ్లు నింపిన ఘనత చంద్రబాబు దన్నారు జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసింది కేవలం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల పేరుతో వేల కోట్లు దోచుకోవడమే. సాగునీటి ప్రాజెక్టుల మెయింటెనెన్స్ గాలికొదిలేసి, రాయలసీమను ఎడారిగా మార్చిన ద్రోహులు మీరన్నారు. ?పులివెందుల ఎమ్మెల్యేగా మీ అన్నను ప్రజలు గెలిపిస్తే.. ఆయన బెంగళూరు ప్యాలెస్‌లో విశ్రాంతి తీసుకోవడానికే సరిపోయింది. గత 18 నెలల్లో పులివెందుల సమస్యలపై ఒక్క రోజైనా మాట్లాడారా? ఎమ్మెల్యేగా బాధ్యత లేనప్పుడు వెంటనే మీ అన్నతో రాజీనామా చేయించు. షికార్లు కొట్టడానికి ఎమ్మెల్యే పదవి ఎందుకు? ?40 ఏళ్లుగా పులివెందుల ప్రజలు మీకు అధికారాన్ని కట్టబెడితే మీరు ఇచ్చింది కేవలం కన్నీళ్లే. బీటెక్ రవి గారు సమస్యలను ఎత్తిచూపితేనే మీకు అభివృద్ధి గుర్తుకు వస్తుందా అన్నారు. ?అవినాష్ రెడ్డి.. ఇప్పటికైనా నీ బోగస్ మాటలు ఆపు. అధికారం పోయినా అహంకారం తగ్గలేదు. పులివెందుల ప్రజలు మీ మోసాలను గమనిస్తున్నారు. నీకు, నీ అన్నకు బుర్ర లేదని ఇప్పటికే ప్రజలు తీర్పు ఇచ్చేశారు. అభివృద్ధి అంటే చంద్రబాబు వినాశనం అంటే అవినాష్ రెడ్డి అని టిడిపి నాయకుడు వర్ధన్ రెడ్డి అన్నారు

అమ్మ స్మారకార్థం దివ్యాంగులకు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి రైస్ కుక్కర్లు వితరణ

మానవతామూర్తి దేవిరెడ్డి లక్ష్మీనరసమ్మ - వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి

పులివెందుల మేజర్‌న్యూస్: సౌమ్యురాలు, సహృదయురాలు, మంచికి మారుపేరు, అయినా మానవతామూర్తి, ఆకలిగొన్నవారి కడుపు నింపే అన్నపూర?గా, పరోపకారిగా, ఉత్తమ సహధర్మచారిణిగా, కోరగుంటపల్లి గ్రామంలో గ్రామస్తులందరి మన్ననలు చూరగొన్న దేవిరెడ్డి కుటుంబంలో మణిదీపం స్వర్గీయ దేవిరెడ్డి లక్ష్మీనరసమ్మ పరిపూర? జీవితం అనుభవించి, చరితార్థురాలిగా ఆపరమాత్ముని సాన్నిధ్యం చేరుకున్నారని, కోరగుంటపల్లె దేవిరెడ్డి కుటుంబ సభ్యులు త్యాగనిరతి, నాయకత్వలక్షణాలు, సేవాతత్పరత కలిగిన వ్యక్తులుగా జిల్లాలోనే పేరుప్రఖ్యాతలు పొందారని, వారి కుటుంబానికి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా మెండుగా ఉండాలని వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి సింహాద్రిపురం మండల ఇంచార్జ్ దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాతృమూర్తి దివంగత లక్ష్మీనరసమ్మ ప్రథమవర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దేవరెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్మరణ కార్యక్రమంలో ప్రముఖులు, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. వారి పవిత్రఆత్మకు



శాంతి చేకూరాలని రెండునిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి సమకూర్చిన ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్లు 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సేవాసూర్తిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి బావ సారెడ్డి కృష్ణారెడ్డి, వారి సహచరులు సురేష్ నాయక్, పార్నపల్లె నాయుడు, ఎర్రగుడిపల్లె కౌన్సిలర్ బొగ్గిటి పురుషోత్తం, వైఎస్ఆర్సిపి చేనేత విభాగం అధ్యక్షులు ఈశ్వరయ్య, అరుణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

వైయస్ జగన్ అధికారంలో ఉన్నా...లేకున్నా బాహుబలే

చెన్నూరు మేజర్ న్యూస్: వైయస్సార్సీపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సర్కార్లో లక్షలాది మందికి పక్కా గృహాలు,ఇళ్ల పట్టాలు ఇచ్చారని, సంక్షేమ పథకాలను ఇచ్చిన హామీలను 98% చిత్తశుద్ధితో మాట తప్పకుండా మడిమ తిప్పకుండా అమలు పరిచారని,అందుకే జగన్ ఎక్కడికి పర్యటనలకు వెళ్లినా వేలాదిగా లక్షలాదిగా జనం ప్రభంజనంలా తరలి వస్తున్నారన్నారని 11 సీట్లున్న జగన్ వార్నింగ్ ఇస్తే 164 సీట్లున్న కూటమి సర్కారును నమ్మి మెడికల్ కాలేజీల కోసం టెండర్లు వేసేందుకు ఒక్కరంటే ఒక్కరు కూడా ముందుకు రాలేదంటే ఇది జగన్ మాటకు, చరిష్మాకు ప్రత్యక్ష నిదర్శనమని, జగన్ అధికారంలో ఉన్న లేకున్నా ఆయనే నిజమైన బాహుబలి అని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి,కమలాపురం నియోజకవర్గం రాష్ట్ర పరిశీలకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి కొనియాడారు.మండల కేంద్రమైన చెన్నూరులోని వైయస్సార్సీపి మండల కన్వీనర్ జీ.యన్.భాస్కర్ రెడ్డి స్వగృహంలో సోమవారం రెడ్యం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు ఎన్నికల్లో జగన్ బ్రాండ్ దెబ్బతిందని ఆయన రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఊరు వాడ తిరిగి ఓట్లు దండుకుని జగన్ పై విషంచిమ్మారని గ్లోబల్ ప్రచారం చేశారని నేడు ఆర్బిఐ నివేదికలో వాస్తవాలు నగ్నంగా వెలుగులోకి వచ్చాయని దీనికి టిడిపి,జనసేన అగ్రనేతలు, అధినేతలు నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ లు సమాధానం చెప్పాలని ఆయన సవాల్ విసిరారు.జగన్ సర్కార్లో పెట్టుబడిదారులు పారిపోయారని ఎల్లో మీడియా విషపురాతలు రాసిందని, టిడిపి,జనసేన నేతలు గ్లోబెల్స్ ప్రచారం చేశారని ఆయన ఆందోళన వ్యక్తం పరిచారు. జగన్ సర్కార్ ఐదేళ్లలో తయారీ రంగంలో దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో భారతదేశంలో ఐదవ స్థానంలో పారిశ్రామికాభివృద్ధి లో దక్షిణ భారతదేశంలో నెంబర్ వన్ లో,భారత దేశంలో ఎనిమిదో స్థానంలో ఉందని ఇప్పటికైనా ఏపీ బ్రాండ్ దెబ్బతిందా? లేకుంటే ఇంతకు మునుపెన్నడూ చూడని ఆర్థిక పురోగతిని చూసామా? చెప్పాలని అప్పటి ముఖ్యమంత్రి జగన్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని రెడ్యం సవాల్ విసిరారు.మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను ఖాజీపేట మండలం, తుడుమలదిన్నె గ్రామంలో వైఎస్ఆర్సిపి దళితనేత చాట్ల విజయ్ భాస్కర్ ను ఫోన్ ద్వారా,మరోసారి స్వయంగా కులం పేరుతో దూషించి, దాడిచేసి హత్యాయత్నం చేస్తే దానిపై డిసెంబర్ 22న ఖాజీపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారన్నారు.వారం రోజులు దాటినప్పటికీ ముద్దాయిలు పోలీస్ స్టేషన్ ఎదుట తిరుగుతున్నప్పటికీ వారిని అరెస్టు చేయకపోవడం పోలీసు వైఫల్యానికి ప్రత్యక్ష

నిదర్శనమన్నారు.తక్షణం నలుగురు ముద్దాయిలను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జగన్ ప్రజల మనిషిగా,జననేతగా పథకాలను అమలుపరిచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచారని చంద్రబాబు నాయుడు కార్పొరేట్ వ్యక్తులకు తొత్తుగా మారి పాలన సాగిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి సర్కార్ ప్రభుత్వ వైద్య కళాశాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఎలా ప్రైవేటుపరం చేస్తారని పిపిపి, పి 4 విధానంలో భారతదేశంలో బాగు పడిన వారిని ఒక్కరైనా చూపిస్తారా? అని ఆయన మరోసారి సవాల్ విసిరారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతు రామారావు గ్రామ సభలో చంద్రబాబు సర్కారుపై మంత్రి నారాయణపై నిశితంగా విమర్శలు చేసి ఆవేదన తట్టుకోలేక సభలోనే క్రిందపడి ఆసుపత్రికి తరలిస్తుండగా మరణిస్తే దీనిపై వైయస్సార్సీపి పై విషంచిమ్ముతారా? అని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.చంద్రబాబు సర్కార్ చేసిన అవినీతి అక్రమాలపై విమర్శిస్తే,ప్రశ్నిస్తే, నిలదీస్తే వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమకేసులు నమోదుచేసి జైలుకు పంపడం, భయపెట్టాలనుకోవడం పగటి కలేనని దీంతో వైఎస్ఆర్సిపి నేతలు భయపడకపోగా బలపడతారని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్ జీ.ఎన్.భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,వైయస్ఆర్సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు పేరుసోముల నిత్య పూజయ్య,వైఎస్ఆర్సిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు అల్లి శ్రీరామూర్తి, వైఎస్ఆర్సిపి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హజరత్ భాష,బయనపల్లె ఎంపీటీసీ దుంప నాగిరెడ్డి, బయనపల్లె సర్పంచ్ తుంగ చంద్ర శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్ ప్రమాదాలు అరికడదాం

సెల్ ఫోన్ ప్రయాణం వద్దు-ప్రాణాలు ముద్దు

పులివెందుల మేజర్‌న్యూస్: ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్ ప్రమాదాలు అరికడదామని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో సోమవారం 6 వ రోజు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం వాలంటీర్ లచే రోడ్ ప్రమాదాల పై నిర్వహించిన అవగాహనా ర్యాలీ ని మహాత్మా గాంధీ కూడలి నుండి వారు ప్రారంభించారు. గాంధీ కూడలి నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్, పాత ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా పూల అంగల్ల కూడలి వరకు సాగిన ఈ ర్యాలీ లో సెల్ ఫోన్ వద్దు-ప్రణాలు ముద్దు, బైక్ ప్రయాణం లో హెల్మెట్, కారు ప్రయాణాలలో షీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్ లు చూసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించండి రోడ్ ప్రమాదాలు అరికట్టండి అనే నినాదాలతో హోరెత్తించారు. రోడ్ మార్గంలో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించమని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, ఆటో లలో పరిమితి మించి

ప్రయాణికులతో ప్రయాణం ప్రమాదం అని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనాలు ఆపి విద్యార్థిని లు అవగాహన కల్పించారు.

అనాథ మృతదేహానికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అంత్య క్రియలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ : అన్నవరానికి చెందిన డి.హుస్సేనమ్మ అనే వ యోవృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, కృపా ఆగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు ప్రసన్న కుమార్, సురేష్ పాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

‘ నేటి దినపత్రిక సూర్య’ వార్తకు స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు

రోడ్డును కప్పేసిన కంపచెట్లను జెసిబి లతో తొలగిస్తున్న అధికారులు

సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు, వాహనదారులు

అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని ముత్తుకూరు–బద్వేలు ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగాయి దీంతో ఆ రహదారి వాహనదారులకు అసౌకర్యంగా మారింది ఆర్అండ్ బి అధికారులు రోడ్డుకు ఇరువైపులున్నా కంపచెట్లు తొలగించక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ప్రజల నుండి వచ్చాయి మరో వాహనం ఎదురుగా వచ్చినప్పుడు రోడ్డు పక్కకు వెళ్లలేని పరిస్థితి ఎదురవుతుండేది మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడక పోవడం దీంతో ప్రమాదాలకు ఈ రోడ్డు నిలయంగా ఉండేది నిత్యం ఈ ప్రధాన రహదారిలో ప్రజలు వాహనాలతో ప్రయాణిస్తున్నారు ముత్తుకూరు నుండి గొడుగునూరు చెరువు కట్ట వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ ప్రమాదాలకు కంపచెట్లు కారణమవుతుండేవి ముత్తుకూరు నుండి వేమలూరు చెరువు కట్ట, మాడపూరు, మన్యం వారి పల్లి, కమలాకూరు,పుటాయపల్లె, గొడుగునూరు చెరువు కట్ట వరకు రోడ్డు మలుపులలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి మరోవైపు వేమలూరు వంతెనపై మూడు అడుగుల మేరా సోమశిల ముంపు జలాలు నిల్వ ఉండడంతో వాహనాలు వంతెనపై ప్రయాణించేందుకు వీలులేనందున ప్రజలందరూ నిత్యం ముత్తుకూరు – బద్వేలు ప్రధాన రహదారిలో వాహనాలలో ప్రయాణిస్తున్నారు ప్రయాణం బయలుదేరిన వ్యక్తి ఇంటికి చేరే దాకా ఆందోళన పడుతుండేవారు రోడ్డుకు ఏపుగా పెరిగిన కంపచెట్లపై నేటి దినపత్రిక సూర్య లో ‘ప్రమాదాలకు నిలయం ఆ రోడ్డు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు’ అని శీర్షిక వెలువడింది ఇటీవల వేమలూరుకు భూమి సర్వే కోసం బద్వేల్ ఆర్ అండ్ బి ఏఈ రాధా రత్నకుమారి దృష్టికి నేటి దినపత్రిక సూర్య విలేఖరి సమస్యను తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఏఈ రాధా రత్నకుమారి రెండు జెసిబి యంత్రాలతో గొడుగునూరు కట్టపై నుండి ముత్తుకూరు వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపుకు చర్యలు తీసుకున్నారు సోమవారం జెసిబి యంత్రాలు వేమలూరు గ్రామానికి చేరుకుని ముత్తుకూరు గ్రామానికి తొలగిస్తూ వెళ్లడంతో ప్రజలు వాహనదారులు ఆర్ అండ్ బి అధికారుల పనితీరు పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు నేటి దినపత్రిక సూర్య ప్రజల పక్షాన నిలబడుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను తీర్చటంలో ముందుంటుందని మరొక్కసారి రుజువైందని గ్రామాల ప్రజలు, వాహనదారులు, నేటి దినపత్రిక సూర్య పాఠకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

ధనుర్మాసం గోదాదేవి రంగనాథ స్వామి చరిత్ర

ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: గోదాదేవి రంగనాథ స్వామి చరిత్ర విష్ణు భక్తి, అచంచలమైన ప్రేమ, మరియు దైవిక కలయికను వివరిస్తుందిబీ గోదాదేవి (ఆండాళ్) శ్రీమన్నారాయణుడిని భర్తగా భావించి, ధనుర్మాసంలో తిరుప్పావై పాడి వ్రతం చేసి, చివరకు రంగనాథస్వామిలో (శ్రీరంగం) లీనమయ్యారు, ఇది వైష్ణవ సంప్రదాయంలో గొప్ప భక్తికి ప్రతీక, దీనిని శ్రీరామానుజులు కొనసాగించారు.

గోదాదేవి (ఆండాళ్) పరిచయం

పుట్టుక: విష్ణుచిత్తులవారి (పెరియాళ్వార్) కూతురు, భూదేవి అంశగా భావిస్తారు, శ్రీవిల్లిపుత్తూరులో పెరిగారు.

భక్తి: కృష్ణుడిని తన భర్తగా భావించి, అతనితో ఏకం కావాలని కోరుకున్నారు. ఈ కోరికతోనే 30 పద్యాలతో కూడిన తిరుప్పావై రచించారు, ఇది ధనుర్మాస వ్రతంలో భాగంగా ఉంటుంది. ఆండాళ్ లేదా గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తరువాత గోదా దేవి, శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలని తలచింది. విష్ణుచిత్తులవారు ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలు అలంకరణగా తీసుకోని వెళ్ళేవారు, అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తరువాత స్వామివారికి పంపించసాగినది, ఓ రోజు ఈ రహస్యం తండ్రి అయిన విష్ణుచిత్తులవారికి తెలిసి చాలా దుఃఖించి స్వామివారికి మాలాధారణ కావించరు, దానితో స్వామి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని చాలా చాలా బాధపడుతుంటే స్వామివారు విష్ణుచిత్తులతో అదేమీ లేదనీ, అంతే కాకుండా ఇహ ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారణే కావాలని ఆదేశిస్తారు, దానితో విష్ణుచిత్తులవారు అలాగే చేస్తారు. తరువాత గోదా అమ్మవారు, తన తోటి బాలికలతో కలిసి “తిరుప్పావు” వ్రతాచరణ చేస్తారు. ఆ తరువాత స్వామివారి ఆదేశానుసారం గోదాదేవికీ, రంగనాథస్వామి వారికీ వివాహం జరుగుతుంది, వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది, అది చూసి విష్ణుచిత్తులవారు దుఃఖితులయితే స్వామి విష్ణుచిత్తులకు జ్ఞానోపదేశంచేసి మాయ నుండి వెలుపలకి రావడానికి సాయం చేస్తారు. గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధమైనది. దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ, విష్ణువు యొక్క ఆలయంలో రోజుకొక్క పాశురం చొప్పున పఠిస్తారు.

ధనుర్మాసం ప్రాముఖ్యత

వ్రతం: ధనుర్మాసంలో గోదాదేవి, తోటి గోపికలతో కలిసి శ్రీకృష్ణుడిని (లేదా రంగనాథ స్వామిని) పొందడానికి ఈ వ్రతం చేసి, ‘అక్కర అడిసిల్’ అనే ప్రసాదాన్ని స్వామికి సమర్పించారు.

లక్ష్యం: తిరుప్పావై ద్వారా భక్తి, నైతిక విలువలు, మరియు సంపూర్ణ శరణాగతిని బోధించారు, ఇది వైష్ణవంలో ముఖ్యమైనది.

రంగనాథ స్వామి (శ్రీరంగం)

రూపం: శ్రీరంగంలోని రంగనాథస్వామి, విష్ణువు యొక్క శయన రూపం (పవళించిన భంగిమ), ఆదిశేషునిపై పవళించి ఉంటారు.

లీనం: గోదాదేవి తన ధనుర్మాస వ్రతం పూర్తి చేసి, చివరి రోజున శ్రీరంగనాథ స్వామిలో ఐక్యమైపోయారు.

శ్రీరామానుజుల పాత్ర గోదాదేవి ఆకాంక్షను నెరవేర్చడానికి, శ్రీరామానుజులు 100 పాత్రల ‘అక్కర అడిసిల్’ సమర్పించారు, దీనికి ప్రతిగా గోదాదేవి (విగ్రహ రూపంలో) రెండు అడుగులు ముందుకు వేసి ‘అన్నా’ (అన్న) అని సంబోధించారు.

వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవుని కడప ఆలయం వద్ద భారీ బందోబస్తు : డిఎస్పీ

కడప క్రైమ్ మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవుని కడప ఆలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు 5 మంది సిఐలు,9 మంది ఎస్సైలు, ఏ ఎస్సైలు,మహిళా పోలీసులు, మొత్తం 228 మంది సిబ్బందితో కట్టుదిట్టంగా దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కడప డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు. దేవుని కడప పరిసర ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా లేకుండా భక్తులకు దర్శనం అయ్యేలా చర్యలు చేపట్టామన్నారు.ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. తెల్లవారుజామున 1.30 గంటల నుండే స్వామి వారి దర్శనానికి భక్తులు వస్తూ ఉండటంతో చైన్ స్నాచింగ్, దొంగతనాల పై ప్రత్యేక నిఘు పెట్టమని డి.ఎస్.పి తెలిపారు.

గుడిపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో వైకుంఠ ఏకదశకి ఉత్తర ద్వారం దర్శనం

ఆలయ అర్చకులు వెల్లల నరసింహయ్య

దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకదశి నాడు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ అర్చకులు నరసింహయ్య పేర్కొన్నారు. సోమవారం అర్చకులు మాట్లాడుతూ నేడు 30 తేది మంగళవారం వైకుంఠం ఏకదశి సంధర్భరేగా దేవస్థానంకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకదశకి సంబంధించిన ఉత్తర ద్వారం దర్శనం కల్పించేందుకు తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. వైకుంఠ ఏకదశి నాడు ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడంతో పాటు దాతల సహాయంతో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు తెల్లవారుజామున 4 గంటల నుండి ఉత్తర ద్వారం దర్శనం ఉంటుందని తెలిపారు. వైకుంఠ ఏకదశి నాడు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కటాక్షం పొందాలని అర్చకులు కోరారు.

ఫిర్యాదులపై పరిష్కారం చూపాలి

రెవిన్యూ డివిజనల్ అధికారిసాయి శ్రీ

రాజంపాళెం,మేజర్న్యూస్: ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి నిరీ?త గడువు లోపల పరిష్కారం చేయాలని జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి శ్రీ సూచించారు సోమవారం తాహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజా సమస్య పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ఆర్డీవో ఆధ్వర్యంలో జరిగింది రెవిన్యూ ఇతర శాఖల అధికారులతో ఆర్డిఓ చర్చించారు గత గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులపై సమీక్షించారు రీ సర్వే జరిగిన 8 గ్రామాల రైతులకు 4461 పట్టాదారు పాసు పుస్తకాలను జనవరి రెండో తేదీ నుంచి పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు కుందూ– పెన్నా వరద కాలువకు భూములు కోల్పోయిన చిన్నశెట్టిపల్లె రైతుల భూముల సబ్ డివిజన్లో తప్పులు ఉన్నందువల్ల తమ భూములు రిజిస్టర్ కావడం లేదని ఆర్డీవోకు ఫిర్యాదు చేశారుఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆర్డిఓ రైతులకుతెలిపారు ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తహసిల్దార్ మనోహర్ రెడ్డి ఎంపీడీవో రామనాథరెడ్డి ఏవో శివరామకృషా?రెడ్డి మండల సర్వే అధికారి విజయభాస్కర్ మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి హౌసింగ్ ఏఈ శేఖర్ విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ పశువైద్యాధికారి శివ జ్యోతి తదితర మండల శాఖ అధికారులు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

వేమలూరులో భూముల రీ సర్వే గ్రామసభ

అట్లూరు మేజర్‌న్యూస్: అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్ లో భాగంగా వేమలూరులో భూముల రీ సర్వేపై గ్రామసభ మండల సర్వేయర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి రెండో తేదీ నుండి వేమలూరు పంచాయతీలో రెవెన్యూ అధికారులు భూములు రీ సర్వే చేయడం జరుగుతుందని రైతులు భూములను ఆన్లైన్ చేయించుకునేవారు, భూ సమస్యలున్న రైతులు ఎవరైనా ఉంటే భూములకు సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులు మీ పొలాల దగ్గరికి వచ్చినప్పుడు అవసరమైన డాక్యుమెంట్లను చూపించి పొలాల దగ్గర ఉండి అధికారులకు సహకరించి భూములను ఆన్లైన్ చేయించుకోవాలని కోరారు అనంతరం గ్రామంలో భూముల రీ సర్వే పై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్ఓ సుబ్బన్న, గ్రామ సర్వేయర్లు వినయ్, నరేష్ , రామచంద్ర, టిడిపి నాయకులు అల్లం వెంకటసుబ్బయ్య, గురు ప్రసాద్ రెడ్డి, గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సుగవాసి ప్రసాద్ బాబుకు ఘన సన్మానం

వేంపల్లె మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు ను జనసేన సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ ఘనంగా సన్మానించారు. సోమవారం జిల్లా కేంద్రమైన రాయచోటి టిడిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అలాగే మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కాపు సామాజిక వర్గానికి, ఇతరత్రా వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేయాలని దాసరి రవిశంకర్, ప్రసాద్ బాబుని కోరారు. అలాగే ఏపి సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి పాలన పట్ల రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఫసల్ భీమాపై చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం

- వైసిపి రైతు విభాగం నేత ఎం.మస్తాన్ రెడ్డి

వేంపల్లె మేజర్ న్యూస్:2025 ఏడాదికి సంబంధించి రబీ ఫసల్ భీమాపై కూటమి ప్రభుత్వం చేతులెత్తేసినట్లు వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది చివరి నెల డిసెంబర్ ముగుస్తున్నప్పటికీ ఫసల్ భీమా జిల్లాకు సంబంధించిన వివరాలు ఆన్లైన్లో చూపడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల వివరాలు చూపిస్తోందని, ఒక్క కడప జిల్లా మాత్రమే ఎందుకు చూపించడం లేదో చెప్పాలన్నారు. ఈ జిల్లాపై ఎందుకు అంత కక్ష్య సాధింపు అని ప్రశ్నించారు. గత వైకాపా ప్రభుత్వం రైతుల మీద భారం పడకుండా ఫసల్ భీమా చెల్లించిందని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో సిఎం చంద్రబాబు పాత పద్ధతిలోనే ఫసల్ భీమాని అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధిక వర్షాల వల్ల ఆయా పంటలపై రైతులు నష్టాన్ని చవి చూశారన్నారు. ఈ విషయంపై జిల్లాలోని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు దృష్టి సారించక పోవడం దురదృష్టకరమని వెలిబుచ్చారు. ఇకనైనా వచ్చే జనవరి వరకు గడువు పెంచాలని, ఫసల్ భీమా చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

అలుపెరుగని కృషివలుడు చిత్త బాల్రెడ్డి

ఘనంగా సెయింట్ ఆంటోనీ స్కూల్లో 77వ జన్మదిన శుభాకాంక్షలు



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఫౌండర్ పాఠశాల ఫౌండర్ అయిన చిత్తా బాల్రెడ్డి 77వ జన్మదిన వేడుకలను పాఠశాలలో సిబ్బంది మరియు విద్యార్థి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మొదట బర్త్డే కేకును విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది తో కలసి ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మరియు ఫౌండర్ చిత్తా బాల్రెడ్డి గురించి, పాఠశాల ఉపాధ్యాయుడు మాట్లాడుతూ, అంతోనమ్మ శౌరెడ్డి లకు 1949 వ సంవత్సరమున జన్మించారు. వారికి ప్రథమ సంతానమైన చిత్తా ,బాల్రెడ్డినీ అన్ని విధాలుగా విద్య యందును జ్ఞాన మందును భగవంతుడు చక్కగా కాపాడుతూ సమాజంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన అలుపెరుగని కృషివలుడుగా నేటికీ 76 జన్మదిన వేడుకలు పూర్తిచేసుకుని 77వ సంవత్సరంలో కి ప్రవేశించారు. ఈయన ఆశయం తల్లి, తండ్రి లేని పేద విద్యార్థులకు , తమ వంతు సహాయ సహకారాలతో విద్యనందించటం, మారుమూల ప్రాంత ప్రజలకు విద్యా, వైద్య అందించాలని సంకల్పముతో ఉన్నారటంలో సందేహం లేదు. ఈయన ఏదైనా ఒక కార్యక్రమం తలపెట్టినట్లయితే అది పరిపూర్తి అయ్యేంతవరకు నిరంతరం శ్రమిస్తూనే ఉంటారని తెలిపారు. ఈయన అడుగుజాడల్లోనే ఆయన కుమారుడు పాఠశాల కరస్పాండెంట్, చిత్త, ,రాజశేఖర్ రెడ్డి అన్ని విధాలుగా విద్య,రాజకీయ రంగాలలో తనదైన శైలిలో ముందుకు దూసుకెళ్తున్నారని వారు తెలిపారు. అనంతరం అధ్యాపక బృందం వారిని శాలవతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ డ్రైవర్లు ఆయమ్మలు అందరూ సంబరాలు చేసుకున్నారు.

మోడీ పాలనలో విఫల సంవత్సరం కావడం శోచనీయం

- వచ్చే సంవత్సరమైనా సఫలం కావాలి

వేంపల్లె మేజర్ న్యూస్: కేంద్రంలోని మోడీ పాలనలో గడిచిన 2025 సంవత్సరం విఫలం కావడం శోచనీయం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఎన్నడూ లేని విధంగా డాలర్ తో పోలిస్తే రుపాయి విలువ అద:పాతాళానికి పడిపోయిందన్నారు. దీంతో భారతీయ విద్యార్థులకు విదేశీ విద్యా భారమైందని, దిగుమతులపై ఆర్థిక భారం పడిందన్నారు. పొరుగు, మిత్ర దేశమైన బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు, అమెరికాలో భారత అక్రమ వలసదారులను సంకెళ్లు, గోలుసులతో పంపడం, ఇండిగో సంక్షోభం, ఢిల్లీ కాలుష్యం, అప్పుల భారత్ చేయడం, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి మీద ఓ న్యాయవాది బూట్ విసరడం లాంటివి సిగ్గు చేటన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరు తొలగించి జాతిపితను అవమానించారని మండిపడ్డారు. రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉందని, ఎన్నడూ లేని విధంగా తయారైందన్నారు. భద్రతా వైఫల్యం కారణంగా జమ్ము కాశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడులు జరిగాయన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహం జరిగిందని, విభజన హామీలు, ప్రత్యేకహోదాను పక్కన పెట్టారన్నారు. ఆ విధంగా ఏ కోణంలో చూసిన మోడీ పాలనలో విఫలం సంవత్సరంగా తయారైందన్నారు. కనీసం వచ్చే సంవత్సరమైనా సఫలం కావాలని తులసిరెడ్డి ఆశిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, రామక కృష?, అమర్, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో రూ.1.23 కోట్ల అవినీతి

టీడీపీ, వైసీపీ రహస్య ఒప్పందాలే కారణం - ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో రూ.1.23 కోట్ల అవినీతికి టీడీపీ, వైసీపీ రహస్య ఒప్పందాలే కారణమని ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష ఆరోపించారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న ప్రారంభో త్సవాలు, ఓపెనింగ్ కార్యక్రమాలకు బిజీగా ఉండే ఎమ్మెల్యే వంద కోట్ల బడ్జెట్ ఉన్న అత్యంత కీలక సమావేశానికి హాజరు కాకపోవడం అనేక ప్రశ్నలకు దారి తీస్తోందన్నారు. సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు కూడా చర్చ లేకుండానే సభను త్వరగా ముగించడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని తెలిపారు. మున్సిపాలిటీ పెట్రోల్ బంక్‌లో అక్షరాలా రూ.1 కోటి 23 లక్షల మేర చట్టవ్యతి రేక లావాదేవీలు జరిగాయని, దీనిపై మున్సిపాలిటీ కమిషనర్ స్వయంగా ధ్రువీ కరించారని గుర్తు చేశారు. ఈ సమావేశం కేవలం పది నిమిషాల్లో ముగియడం వెనుక ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య ఉన్న చీకటి ఒప్పందాలే కారణమని ఆరోపించారు. ఈ అంతర్గత అవగాహనల గురించి ఇరు పార్టీలకు చెందిన కౌన్సిలర్లకే పూర్తిగా అవగాహన లేకపోవడంతో, వారు కూడా పరిస్థితిని అర్థం చేసుకోలేని స్థితిలో సమావేశాన్ని త్వరగా ముగించారని తెలిపారు. పది నిమిషాల్లోనే కీలక కౌన్సిల్ సమావేశం ముగియడం చూసి, ఇరు పార్టీల కౌన్సి లర్లు కూడా ఆశ్చర్యానికి లోనయ్యారని, ఈ పరిస్థితి ఏ విధంగా ఏర్పడిందో తమకే అర్థం కాలేదని వారు వ్యాఖ్యానించినట్లు వెల్లడించారు. ఒకవైపు మున్సి పాలిటీ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉండగా, మరోవైపు రికా ర్డులు లేకుండా కోట్ల రూపాయల లావాదేవీలు జరగడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. సామాన్యుడికి ఇంటి పన్ను కట్టకపోతే వడ్డీ, చక్రవడ్డీ విధిస్తే, ధనికులకు మాత్రం నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు. మున్సి పాలిటీ చైర్‌పర్సన్‌కు పర్యటనల కోసం వాహన సౌకర్యం ఉన్నప్పటికీ, ఎక్కడె క్కడ పర్యటించారో, ఏ సమస్యలు పరిష్కరించారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పట్టణంలో పరిష్కరించిన ప్రధాన సమస్యల వివరాలు వెల్లడించాలని కోరారు. ఈ వ్యవహారాలు గతంలో పనిచేసిన కమి షనర్ల కాలంలోనూ జరిగి ఉంటే, వారిపైనా చర్యలు తీసుకోవాలని, బాధ్యులెవరో గుర్తించి బాధ్యత వహింప జేయాలని అన్నారు. ఈ అవకతవకలు టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల హయాంలోనే కొనసా గినట్లుగా కనిపిస్తోందని, అధికా రంలో ఎవరు ఉన్నా ప్రజల సొమ్ముపై జవాబు చెప్పాల్సిన బాధ్యత తప్పదన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇద్దరూ ఈ అంశంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీ పెట్రోల్ బంక్‌కు సంబంధించిన రూ.1.23 కోట్ల లావాదేవీలు, వడ్డీ, చక్రవడ్డీ వివరాలపై 48 గంటల్లో బహిరంగ చర్చకు రావా లని పిలుపునిచ్చారు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోతే ప్రజల తీర్పు తప్పదని హెచ్చరించారు. బీసీ వార్డుల అభివృద్ధి, బీసీలకు అందించిన పథకాలు, పెన్ష న్లు, సేవా కార్యక్రమాలపై కూడా చైర్‌పర్సన్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ముతో గౌరవ వేతనాలు తీసుకుంటూ కనీసం పది నిమి షాలు ప్రజా సమస్యలపై చర్చకు సమయం కేటాయించ లేకపోవడం బాధాకర మన్నారు. యువ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఓటరు అడిగే ప్రశ్నలకు ప్రజాప్రతినిధులుగా బాధ్యతతో సమాధానం చెప్పాల్సిందేనని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు చెప్పకుండా తప్పించుకుంటే, ఎంత పెద్ద నాయకులైనప్పటికీ వారిని గద్ద దింపే సత్తా ప్రజలకే ఉందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పెట్రోల్ బంక్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని, ఎవరు డబ్బులు తీసుకున్నారు, ఎవరు లబ్ధిపొందారు, ఎంత వడ్డీ చెల్లించారు అనే అంశాలన్నింటిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాలని కాంగ్రె స్ పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు



కడప, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ ఓబుళమ్మ, డి.ఆర్.డి.ఏ. పి.డి. జి.రాజ్యలక్ష్మి ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్, డిప్యూటీ కలెక్టర్లు శిరీష, రంగస్వామి మరియు ఎస్.ఎస్.ఏ. పిఓ. ప్రేమంత్ కుమార్, మెప్మా పిడి కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే వారికి పార్టీలో సముచిత స్థానం

టిడిపి నుంచి వైసీపీలో చేరిన కార్యకర్తలను అభినందించిన ఎంపీ

పులివెందుల మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. నాలుగు రోజుల క్రితం పులివెందుల పట్టణంలోని బేతేల చర్చి సమీపంలో ఉన్న టిడిపి కార్యకర్తలు సుమారు 20 కుటుంబాలు మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి. ఆధ్వర్యంలో టీడీపీ పార్టీలో నుంచి వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు దీంతో వైఎస్ మనోహర్ రెడ్డి వారికి వైఎస్ఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భాకరాపురంలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కలిశారు ఈ సందరేగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అధికార పార్టీలో నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇరవై కుటుంబాల కార్యకర్తలను ఆయన అభినందించారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పనిసరిగా మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే జగన్ అన్న రెండోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల అవుతున్న ఇప్పటికీ ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. టిడిపి నాయకులు మాత్రం అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు వారు చేసిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్న ఉన్నారన్నారు రాబోయే రోజుల్లో ప్రజలే వారికి గట్టి బుద్ధి చెబుతారన్నారు ఈ కార్యక్రమంలో తరుణ్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బేకరీ దుకాణాలను తనిఖీ చేసిన నగరపాలక వైద్యాధికారి

కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్ మనోజ్ రెడ్డి ఆదేశాల మేరకు కడప నగరంలో నూతన సంవత్సరం సందర్భంగా పలు బేకరీ దుకాణా యజమానులు కేక్‌లు తయారీ చేస్తున్న ప్రదేశాల్లో నగరపాలక సంస్థ వైద్యాధికారి డాక్టర్ రమేష్ సోమవారం తనిఖీ నిర్వహించారు. తయారీ చేస్తున్న ప్రదేశాలు శుభ్రంగా ఉన్నాయా లేదా,ఎంత మేర నాణ్యతతో తయారు చేస్తున్నారో పరిశీలించారు. నాణ్యత శుభ్రత పాటించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని కేక్ తయారీ యాజమాన్యులని హెచ్చరించారు.ఈ తనిఖీలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా.రమేష్‌తో పాటు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హరిణి, మునిసిపల్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాసులు, పూజిత్‌లు పాల్గొన్నారు.

వల్లూరు పోలీస్ స్టేషన్ తనిఖీచేసిన- డి.ఎస్.పి వెంకటేశ్వర్లు

రికార్డుల నిర్వహణ, శాంతి భద్రత, క్రమశిక్షణ మెయింటెనెన్స్ లపై ప్రశంస

వల్లూరు మేజర్‌న్యూస్ : వార్షిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్పీ) వెంకటేశ్వర్లు సోమవారం వల్లూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు, ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని కేసుల రికార్డులు జనరల్ డైరీలు ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు స్టేషన్ ఆవరణ భద్రత మాల్ఖానా రికార్డులు ఆయుధాల సంరక్షణ సీసీ కెమెరాల నిర్వహణ బందోబస్తు వివరాలు తదితర అన్ని విభాగాలను డిఎస్పి పరిశీలించారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల శాంతి భద్రతల పరిస్థితి నేరాల నియంత్రణ ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్సై నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు, స్టేషన్‌లో నిర్వహణ మెయింటినెన్స్ పరిశుభ్రత రికార్డుల భద్రపరిచే విధానం అన్ని బాగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇలాగే కొనసాగించాలని సూచించారు, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెరిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు, నేరాల నివారణలో ముందుండాలని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపి కేసుల నమోదు విచారణలో పారదర్శకత ఉండాలని స్టేషన్ రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని తెలియజేశారు, వల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పనితీరును డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో విధులు నిర్వర్తించి వల్లూరు పోలీస్ స్టేషన్ కు మరింత మంచి పేరు తీసుకురావాలని సూచనలు చేశారు.

ఉపాధి పని తొలగిస్తే గ్రామాలకు నిత్య కరువులే

రాయలసీమ రైతు సంఘం తహసిల్దార్‌కు వినతి పత్రం

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ పనిని తొలగించటం ద్వారా మనలో కరువులు సంభవిస్తాయని గ్రామీణ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన రోజులు దాపరిస్తాయని కేంద్ర ప్రభుత్వం పేదలపై కసాయితనం ప్రదర్శిస్తుందని రాయలసీమ రైతు సంఘం నాయకులు కొండారెడ్డి పేర్కొన్నారు... ఈ సందర్భంగా ఆయన సోమవారం ఆర్‌సిపి ఆధ్వర్యంలో రాయలసీమ వ్యాప్తంగా అన్ని మండలాల తాసిల్దార్లకు వినతి పత్రాలు అందజేసినట్లు ఆ క్రమంలో పెండ్లిమర్రి మండలం తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందించామని పేర్కొన్నారు.. గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులను మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు ఇచ్చేదని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40% ఇస్తూ కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఇస్తామని చెప్పటం దారుణమని ఆయన దుయ్యబట్టారు... ఈ విధంగా ఉపాధి హామీ పనిని నిర్లక్ష్యం చేస్తే దేశాభివృద్ధికి మంచిది కాదని ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఉపాధి పెంపొందించాలి కానీ ఇలా ఉన్న ఉపాధిని తొలగించటం ప్రజల వ్యతిరేకతకు కారణమవుతుందని నేపాల్ శ్రీలంక బంగ్లాదేశ్ దేశాలలో వచ్చిన వ్యతిరేకత ను ప్రదేశంలో తీసుకు రావద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి చింతకొమ్మదిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని లిక్కర్ గోడౌన్ వద్ద సోమవారం రోడ్డు దాటుతున్న వ్యక్తిని రిమ్స్ వైపు నుండి వస్తున్న గుర్తు తెలియని ఒక ద్విచక్ర వాహనం ఢీకొట్టగా చెన్నూరుకు చెందిన కర్నాటి నాగేశ్వర రెడ్డి, వయస్సు: 75 సం॥ వృద్ధునికి తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందినాడు. ఆయన కుమార్తె లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పుత్తా వారికి కృతజ్ఞతలు..

టిడిపి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తా

కడప పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు - పాలంపల్లి జయసుబ్బారెడ్డి



వల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గొల్ల ఒబాయపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ పాలంపల్లి జయసుబ్బారెడ్డి కడప పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఆయన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డిని, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని సోమవారం టీడీపీ పార్టీ ఆఫీసులో కలిసి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డితో పాటు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు, ఈ సందరేగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలు పాలంపల్లి జయసుబ్బారెడ్డిని శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు, ఈ సందరేగా పాలంపల్లి జయసుబ్బారెడ్డి మాట్లాడుతూ పుత్తా వారి నమ్మకం పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలు తనకు గర్వకారణమని అన్నారు, పార్టీ ఆదేశాల మేరకు పార్లమెంట్ పరిధిలో ప్రతి కార్యకర్తను కలుపుకొని ప్రజల మధ్య బలంగా పనిచేస్తానని తెలిపారు, సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి చేరేలా క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు భూపేష్ రెడ్డి నాయకత్వం, పుత్తా పుత్తా చైతన్య రెడ్డి మార్గదర్శకత్వంలో టిడిపి పార్టీని కడప జిల్లాలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానని తెలిపారు..